విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పోకల జమున

## ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ కుట్రపూరిత చర్య

### మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య

జనగామ చౌరస్తా, మార్చి 16 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేయడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కుట్ర పూరిత చర్య అని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పట్టణ, రూరల్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోకల జమున మాట్లాడుతూ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గతంలో సుప్రీం కోర్టుకు ఇచ్చిన హామీని విస్మరించి కవితను అరెస్ట్ చేయడం దారుణమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమయంలో కవితను అరెస్ట్ చేసి బీఆర్ఎస్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆమె విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజార్టీ సీట్లను గెలుస్తుందన్నారు. జనగామ మున్సిపాలిటీకి రూ.25కోట్లు, చేర్యాలకు రూ.10కోట్లు మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు కలిసి రావాలని ఆమె కోరారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం మాట్లాడుతూ కవిత అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం గతంలో ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని జనగామ, చేర్యాల మున్సిపాల్టీలకు రూ.35కోట్ల మంజూరు చేయించారని తెలిపారు. వీటిని తాము తీసుకొచ్చినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు సమద్, దేవరాయ నాగరాజు, నీల శ్రీజ రాంమనోహర్, మాజీ ఎంపీపీ బైరగోని యాదగిరి, మాజీ కౌన్సిలర్ గజ్జెల నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పసుల ఏబేల్, వీరేందర్‌రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, నీల యాదగిరి, ఊడ్లుల కిష్టయ్య, తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

**హెచ్చరిక ప్రకటన**

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ ఉప్పల కొమరయ్య మరియు శ్రీ ఉప్పల పర్శురాములు, ఇరువురు S/o. లేట్ శ్రీ ఉప్పల అబ్బసాయిలు వారు తెలంగాణ రాష్ట్రం, హుస్నాబాద్ పరంగల్ జిల్లా, ప్రస్తుతం జనగాము జిల్లా, దేవరుప్పుల గ్రామం, హరిజన కాలనీ రోడ్ దగ్గర 2 మరియు హళ్ళ గుంటలు విస్తీర్ణపు భూమి, భాగీ ఇంటి పైట్ యొక్క ఉమ్మడి మరియు పూర్తి యజమానులు మరియు స్వాధీనదారులు మరియు అన్‌రిజిస్ట్రర్డ్ సేలేడీడ్ తేదీ: 01-09-2011 ద్వారా జోగు కొండయ్య మరియు సోమ నర్సయ్య నుండి ఉమ్మడిగా కొనుగోలు చేసారు. అప్పటి నుండి పై సదరు ఇంటి పైట్ వారి భౌతిక స్వాధీనతలో ఉంది. నా క్లయింట్ మరియు అతని తమ్ముడు మధ్య మోతిక మరియు పరస్పర అనగాహన ఉంది, పైన తెలిపిన ఇంటి పైట్‌లో వారి వాటాను, రెండు పార్టీలు అన్యాక్రాంతం చేసినట్లయితే, వారు దానిని ఇతర పార్టీకి మొదట ఆఫర్ చేయాలి, ఇతర పార్టీ నిరాకరిస్తే, మొదటి పార్టీ తన వాటాను మూడవ పార్టీకి అన్యాక్రాంతం చేయవచ్చు. అతని తమ్ముడు ఉప్పల పర్శురాములు, తండ్రి లేట్ ఉప్పల అబ్బసాయిలు నా క్లయింట్‌కు అతని వాటా ఆఫర్ చేస్తూ, ఒబిజనల్ సేల్ డీడ్ అతనికి లేనప్పటికీ పై సదరు ఇంటి పైట్ ఆస్తిలో అతని వాటాకు సంబంధించి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మూడవ పార్టీలకు పై సదరు ఇంటిలో అతని వాటాను అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నట్లుగా, నా క్లయింట్‌కు తెలియచ్చింది. అందువల్ల సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా పై ఆస్తికి సంబంధించి సదరు శ్రీ ఉప్పల పర్శురాములు, తండ్రి లేట్ ఉప్పల అబ్బసాయిలుతో లేదా అతని ద్వారా క్లెయిమ్ చేయు ఎవరైనా కొనుగోలు మొదలగువాటి కోసం ఏదేని అమ్మకం ఒప్పందం లేదా ఏదేని ఇతర డీడ్/లు లేదా డాక్యుమెంట్/లు కుదుర్చుకోరాదు. ఈ హెచ్చరిక ప్రకటనను కాదని ఎవరైనా పై సదరు ఆస్తికి సంబంధించి ఏదేని లావాదేవీలో సదరు శ్రీ ఉప్పల పర్శురాములు, తండ్రి లేట్ శ్రీ ఉప్పల అబ్బసాయిలుతో ఏదేని ఒప్పందం, డీడ్ లేదా డాక్యుమెంట్లు కుదుర్చుకుంటే, అతను/ఆమె/వారు దాని నుండి ఎదురయ్యే అన్ని వ్యయాలు మరియు పర్యవసానాలకు మరియు తమ స్వంత నష్టపూలీపై అతను/ఆమె/వారు అలా చేసుకున్నట్లవుతారు.

సం/- జి. మారుతీరావు, అడ్వకేట్
D.No. 04-11-003, ప్లాట్ నం.77, సిండికేట్ బ్యాంక్ కాలనీ, వెస్ట్‌మారేడ్‌పల్లి, సికింద్రాబాద్-500026.
మొబైల్ నం.9700022159

## 'ఉద్యోగులకు భద్రత కల్పించాలి'

జనగామ చౌరస్తా, మార్చి 16 : జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అమలు చేయడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్న ఉద్యోగులపై దాడులు జరగడం హేయమైన చర్య అన్నారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ జనగామ డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై జరిగిన దాడిని ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపుతామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ నాయకులు హఫీజ్, శ్రీధర్, నాగార్జున పాల్గొన్నారు.

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుపై బీఆర్ఎస్ ఆందోళన
- స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తిలో గులాబీ శ్రేణుల రాస్తారోకో
- కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే కవిత అక్రమ అరెస్టు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ప్రత్యర్థి పార్టీలను దెబ్బ తీసేందుకే ప్రధాని మోదీ కుట్రలు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పాలకుర్తి : ధర్నాలో పాల్గొన్న నియోజకవర్గంలోని మూడు మండలాల నాయకులు

# మోదీ కుట్రలపై నిరసన వెల్లువ

స్టేషన్ ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్, మార్చి 16 : ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు బీఆర్ఎస్‌ను మానసికంగా దెబ్బ తీయాలనే కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. కవిత అరెస్ట్‌కు నిరసనగా శనివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులతో పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. 'మోదీ డౌన్, డౌన్, అక్రమ అరెస్ట్‌లను నిలిపివేయాలి, కేసీఆర్ జిందాబాద్' అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ కేసు కొత్తదేమీ కాదని, రెండేళ్లుగా కొనసాగుతున్న ఈ కేసులో అనేక మంది వ్యక్తులను, వ్యాపారులను విచారించారని తెలిపారు. తొలుత కవితను సాక్షిగా విచారించిన ఈడీ మహిళా హక్కులను హరించేలా అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ చెప్పుచేతల్లో పని చేస్తున్న ఈడీ, ఐటీ కవితను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రలో భాగమేనని కడియం విమర్శించారు. సికింద్రాబాద్‌లో మోదీ రోడ్‌షోలో ఉన్న సమయంలో, ఎన్నికల షెడ్యూల్ వెలువడే ముందు కవితను అరెస్ట్ చేశారని తెలిపారు. ఉద్యమ నేత కేసీఆర్ మనోధైర్యాన్ని దెబ్బతీయాలని మోదీ కుట్రలు చేశారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మనుగడలో లేదని, బలంగా ఉన్న బీఆర్ఎస్‌ను దెబ్బ తీస్తే తప్ప బీజేపీ గెలువదనే భయంతోనే కవితను అరెస్ట్ చేయించారని కడియం విమర్శించారు.

**కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులు కరువు..**

లోకసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అభ్యర్థులు కరువయ్యారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. బీజేపీ ప్రకటించిన అభ్యర్థుల్లో సగం మంది బీఆర్ఎస్ వారే ఉన్నారని, కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ నేతలను చేర్చుకుని సీట్లు ఇస్తున్నదన్నారు. దీన్ని బట్టి చూస్తే ఆయా పార్టీలు ఎంత బలహీనంగా ఉన్నాయో అర్థమవుతుందని శ్రీహరి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని అవమానాలకు గురి చేసినా తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఎండిపోతున్న పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని, రూ.2 లక్షల రుణ మాఫీ చేసి రైతుబంధు సాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, జడ్పీటీసీలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, చాడ సరిత, ఎంపీపీలు రడపాక సుదర్శన్, బొమ్మిశెట్టి సరితా బాలరాజు, బీఆర్ఎస్ నాయకులు రాంబాబు, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, సుధాకర్‌బాబు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, ఎంపీటీసీలు రజాక్ యాదవ్, మార్పు శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు కరుణాకర్‌రావు, రాజేశ్వర్ రెడ్డి, రాపోలు మధుసూదన్‌రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : ధర్నాలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల : పాలకుర్తికి తరలివెళ్తున్న మండల నాయకులు

### బీజేపీ, కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి : మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేశంలో ప్రత్యర్థి పార్టీలను దెబ్బ తీసేందుకే కేంద్రంలోని మోదీ సర్కారు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను దెబ్బతీయడానికే కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా ఈడీ అధికారులు కవితను అరెస్టు చేశారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఈడీ పని చేస్తోందన్నారు. కోర్టులపై తమకు విశ్వాసం ఉందని, అక్రమ కేసులో కవిత గెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, పాలకుర్తి, దేవరుప్పుల ఎంపీపీలు నల్లా నాగిరెడ్డి, బస్వ సావిత్రి మల్లేశం, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల అధ్యక్షులు పసునూరి నవీన్, సిందె రామోజీ, తీగల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు పేరం రాము, ముస్కు రాంబాబు, ఎంపీటీసీ అందె యాకయ్య, ప్రధాన కార్యదర్శులు మాచర్ల ఎల్లయ్య, చింత రవి, పాము శ్రీనివాస్, వీరమల్ల రాజు, దీకొండ వెంకటేశ్వర్‌రావు, కొల్లూరు సోమయ్య, వంగ అర్జున్, మేకల సంపత్, సాయిలు, కర్ణాకర్‌రెడ్డి, బాకీ ప్రేమ్‌కుమార్, మాటూరి యాకయ్య, నకీర్త యాకయ్య, కారుపోతుల వేణు, ఎండీ నాసర్ పాల్గొన్నారు.

**పాలకుర్తి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

దేవరుప్పుల : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్‌కు నిరసనగా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఆందోళనకు దేవరుప్పుల మండలం నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. వీరిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కొల్లూరు సోమయ్య, జేరిపోతుల సాయిలు, వంగ అర్జున్, తిరుమలేశ్, కుతాటి నర్సింహులు, వీరాచారి, పానుగంటి కృష్ణ, కొండాజీ, ఎన్నెం చంద్రమౌళి, గేమానాయక్, శ్రీధర్, భరత్ ఉన్నారు.



నర్మెటలో మాట్లాడుతున్న చింతకింది సురేశ్

బచ్చన్నపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి

తరిగొప్పులలో నిరసన తెలుపుతున్న నాయకులు

## రాజకీయ కుట్రతోనే అక్రమ అరెస్టులు

నర్మెట, మార్చి 16: రాజకీయ కుట్రతోనే బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమంగా అరెస్టు చేశారని పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్రలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు బీజేపీ అక్రమ అరెస్ట్‌లకు పాల్పడుతున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నీరేటి సుధాకర్, కంతి రాజలింగం, బానోత్ శంకర్‌నాయక్, జాల కిషన్, భూక్యా రవి, గద్దల విజయ్, గుడికందుల నరహరి, బెడుదం సుధాకర్, ఇట్టబోయిన రమేశ్, చల్ల అంజయ్య, బుడ్డ భాస్కర్, జినుక రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ పరశురాములు, బండి రామలింగం, మేడబోయిన రాజు, కొండ బాలయ్య, కనకయ్య, కొర్ర పాపన్న పాల్గొన్నారు.

**కవిత అరెస్టు అప్రజాస్వామికం..**

బచ్చన్నపేట : ఎమ్మెల్సీ కవితను అక్రమంగా ఈడీ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో వేర్వేరుగా నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ పూర్ణచందర్, వైస్‌చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, మండల కో-ఆర్డినేటర్ ఫిరోజ్ మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై రాజకీయ కక్షతో పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేయించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఎన్ని కుట్రలకు పాల్పడినా పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, నాయకులు వడ్డేపల్లి మల్లారెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గందమల్ల నరేందర్, షబ్బీర్, బాలచందర్, జిల్లా సందీప్, శ్రీనివాస్‌రెడ్డి, బోడిగం గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**తరిగొప్పలలో..**

తరిగొప్పుల : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. కవిత అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి పొందేందుకు కవితను అరెస్టు చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, ఎంపీపీ జొన్నగోని హరితాసుదర్శన్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి హయాంలోనే గ్రామాల్లో అభివృద్ధి

పాలకుర్తి, మార్చి16 : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హయాంలోనే పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తెలిపారు. మండలంలోని చెన్నూరు, ముత్తారం, రాఘవాపురం, చీమలబావితండా, గుడికుంటతండాలో రూ.5లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, జడ్పీ కో-ఆప్షన్‌సభ్యుడు ఎండీ మదార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ముత్తారం మాజీ సర్పంచులు కల్వల భాస్కర్‌రెడ్డి, పార్వతి, ఎంపీటీసీలు మానస, కళింగరావు, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండీ నాసర్, కుమార్, మధు, యాదగిరి, మహేందర్, సురేశ్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎండీ అబ్బాస్, దొంతమల్ల గణేశ్, ఆంజనేయులు, మహేశ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీపీ

నర్మెట, మార్చి 16: మండలంలోని ఆగాపేట, మాన్‌సింగ్‌తండా, మచ్చుపహాడ్, అమ్మాపురం, వెల్దండ గ్రామాల్లో మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధుల నుంచి మంజూరైన రూ.10.40 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ శనివారం భూమి పూజ చేశారు. బోర్‌వెల్, సైడ్‌డ్రైన్, హైమాస్ట్ లైట్ల నిర్మాణ పనులను ఆయా గ్రామాల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, నాయకులు పెద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, నాయకులు ఎర్పుల హేబ్నేజర్, బానోత్ సోమ్ల, లింగాల సిద్దయ్య, మాజీ సర్పంచ్‌లు రామిని శివరాజ్, కున్సోత్ పావని జయరాం, ముప్పిడి ప్రతాప్, పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ రాములు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

రఘునాథపల్లి, మార్చి 16: జనగామ నయాబ్ తహసీల్దార్ జగన్‌పై దాడికి నిరసనగా రఘునాథపల్లి మండలంలోని రెవెన్యూ ఉద్యోగులు నిరసన తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగేందర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, ఎంఆర్ఐ బాలరామస్వామి, ఆర్ఐ శ్రీనివాస్‌రావు, మండల్ సర్వేయర్ మహేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిత, ఐలమల్లయ్య జూనియర్ అసిస్టెంట్, శారద, రవీందర్,అనిల్ రికార్డు అసిస్టెంట్, వెంకటయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలోని గుడిసెల తొలగింపు

### అడ్డుకున్న సీపీఎం నాయకుల అరెస్ట్

బచ్చన్నపేట, మార్చి 16 : మండలంలోని చిన్నరామన్‌చర్ల శివారు 174 సర్వే నంబర్‌లోని ఎనిమిది ఎకరాల భూమిలో సీపీఎం ఆధ్వర్యంలో వేసిన గుడిసెలను శనివారం పోలీసులు తొలగించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా గుడిసెలు ఎలా వేస్తారని అధికారులు, పోలీసులు ప్రశ్నించగా ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. అనంతరం పోలీసు బలగాలు గుడిసెలను తొలగించి దీనికి బాధ్యులైన సీపీఎం నాయకులు చుంచు విజేందర్, రామగళ్ల అశోక్, మణి, ఉదయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఏసీపీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతియుతంగా ఆందోళన చేయాలే తప్ప అక్రమంగా గుడిసెలు వేసుకోవద్దన్నారు. అనంతరం నలుగురిని అరెస్టు చేయడంపై గుడిసె వాసులు ఆందోళన చేశారు. కార్యక్రమంలో సీఐ సాయిరమణ, ఎస్సైలు సతీశ్, శ్వేత పాల్గొన్నారు.

## పని ప్రదేశంలో తాగునీటి సౌకర్యం కల్పించాలి

నర్మెట, మార్చి 16: ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని డీఆర్డీవో మొగులప్ప అన్నారు. మండలంలోని గండిరామవరం, బొమ్మకూర్‌లో ఉపాధిహామీ కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రోజువారీ వేతనం రూ.272 వచ్చేలా పనిచేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో ఖాజనయిమొద్దీన్, ఏపీవో రమాదేవి, ఎంపీవో అరవింద్, ఈసీలు లింగయ్య, సతీశ్ పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

మక్కజొన్న పొత్తుతో మహిళ ఆకృతి

జనగామ చౌరస్తా, మార్చి 16 : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీస్తే అద్భుత కళాఖండాలు ఆవిష్కృతమవుతాయని డీఈవో రాము అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, రాష్ట్ర గ్రీన్ కార్ప్స్ సంయుక్తంగా విద్యార్థులకు జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ నిర్వహించారు. జిల్లాలోని 58 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు వాడి పారేసిన ప్లాస్టిక్, సీసం వ్యర్థ పదార్థాలతో అద్భుతమైన కళాకృతులను రూపొందించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీసీ కోఆర్డినేటర్ గౌసియా బేగం, స్టేట్ ప్రాజెక్ట్ అధికారి విద్యా సాగర్, జ్యూరీ కమిటీ మెంబర్ సాయి శ్రీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ మురళి

## బీజేపీ బెదిరింపులకు భయపడం

### బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ పసునూరి మురళి

జనగామ, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం అని తెలంగాణ జాగృతి జిల్లా మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ పసునూరి మురళి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి జాగృతి కార్యకర్తలు నిరసన తెలిపి కవిత అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పసునూరి మురళి మాట్లాడుతూ లోకసభ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌ను మానసికంగా దెబ్బతీయాలనే ఆలోచనతో కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ ఎన్నికల ప్రచారంలో మోదీ పాల్గొన్న రోజే ఈడీ కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్య వాదులంతా దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు. ప్రజల పక్షాన మా గొంతు ఎత్తుతామని, బీజేపీ దాడులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. బీజేపీకి అభ్యర్థులు దొరకక వివిధ పార్టీల నుంచి చేర్చుకోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎండుతున్న పంటలకు సాగునీరందించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్తకొండ గంగాధర్, చిదురాల రాజు, నారగోని రవిచంద్ర, ఓరుగంటి రాజు, రంగు రాంబాబు, పాల సాయి, ఎండీ అతిక్‌పాషా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ నిధులతో బోరు మంజూరు

జనగామరూరల్, మార్చి 16 : మండలంలోని పసరమడ